క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న సంఘం సభ్యులు

మధురవాడ : స్థానిక దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద పద్మశాలి ఆత్మీయ సేవా సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఆలయ ధర్మకర్త పిల్లా చంద్రశేఖర్ సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు ప్రారంభించారు. రోజురోజుకు ఎండ తీవ్రత విజృంభించడంతో ప్రజలకు దాహాన్ని తీర్చే ఉద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు వీరు తెలిపారు. పద్మశాలి సంఘం సెక్రటరీ బేతా భాస్కరరావు, జగ్గిలింగి గణపతి రావు తదితరులు పాల్గొన్నారు.

ఇస్కాన్‌లో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో రాధాకృష్ణులు

కొమ్మాది: సాగర్‌నగర్ ఇస్కాన్ మందిరంలో ఆదివారం వారాంతపు పూజా కార్యక్రమంలో భాగంగా హరేకృష్ణ, హేరే రామ నామస్మరణలతో ప్రత్యేక పూజలు చేశారు. రాధాకృష్ణ, సుభద్ర, బలభద్ర జగన్నాథుడు, సీతారాములు, ఆంజనేయ, నరసింహస్వామి విగ్రహాలను వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి లీలలు, మహిమలను వర్ణిస్తూ భక్తులు భజనలు, గీతాలాపనలు చేశారు.

400 మందికి వైద్యసేవలు



రోగులను పరిక్షిస్తున్న వైద్య సిబ్బంది

తగరపువలస: భీమిలి మండలం చిప్పాడ పంచాయతీ ఆశిపాలెంలో ఆదివారం నగరానికి చెందిన ఆయుష్మాన్ ఆస్పత్రి, గ్రామీణ వైద్యుడు వెంపాడ అప్పలకారు రెడ్డి సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 400 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. మదర్ థెరిసా ఫస్ట్ ఎయిడ్ కేంద్రం వద్ద ఈ శిబిరాన్ని వైఎస్సార్‌సీపీ మండల సచివాలయాల కన్వీనర్ సరగడ రఘునాథరెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో వైద్యులు పృధ్వీ, ఫణిమాధవ్, ధర్మకిషోర్ రాజా, పి.ఎ.వి.సాయిరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

26న స్టీల్ ప్లాంట్ వద్ద బహిరంగ సభ



పాదయాత్ర చేస్తున్న వామపక్షాల నాయకులు

తగరపువలస: స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 26న కూర్మన్నపాలెం మెయిన్ గేటు వద్ద జరిగే బహిరంగసభను విజయవంతం చేయాలని వామపక్షాల నాయకులు కోరారు. ఆదివారం స్థానిక మెయిన్‌రోడ్డులో జరిగిన పాదయాత్రలో భాగంగా ప్రధాని మోడీ నిరంకుశ పాలనను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.ఎస్.ఎన్. మూర్తి, రవ్వ నరసింగరావు, కె.నాగరాణి, ఎస్.అప్పలనాయుడు, కానూరి రాంబాబు, మోర అప్పలరాజు, నూలు ఆదినారాయణ, అల్లం గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణం.. ప్రమాదం

- ఆదర్శనగర్–నమ్మివానిపేట రోడ్డు అధ్వానం
- ఇరుకు రహదారి కావడంతో నిత్యం ప్రమాదాలు



రోడ్డు పక్కన ప్రమాదకరమైన గుంత

తగరపువలస : జీవీఎంసీ భీమిలి జోన్ రెండోవార్డు ఆదర్శనగర్–నమ్మివానిపేట రహదారి పొడవునా ప్రతిరోజూ ప్రమాద ఘంటికలు మోగుతూనే ఉన్నాయి. సుమారు కిలోమీటరున్న పరిధిలో ప్రమాదం జరగని రోజంటూ ఉండటం లేదు. ఎనిమిది అడుగుల వెడల్పులో ఉన్న బీటీరోడ్డు చాలా వరకు వంపులు తిరిగి ఉండటంతో పాటు సగానికి పైగా రహదారి శిథిలమైంది. పాతికేళ్ల క్రితం వరకు కర్రి నమ్మివానిపేట, నమ్మివానిపేట కాలనీ, దిగువ నమ్మివానిపేట గ్రామస్తులు కేవలం కాలిబాటలు ఆధారంగా వ్యవసాయ భూములలోనుంచి రాకపోకలు సాగించేవారు. ఆదర్శనగర్ సచివాలయాలను ఆనుకుని దేవదాయశాఖకు చెందిన లంగర్ఖానా భూములు ఇక్కడ నుంచే ప్రారంభమవుతాయి. నమ్మివానిపేట, సంగివలస గ్రామాల మధ్య అనిల్ నీరుకొండ ఆస్పత్రి, మెడికల్, డెంటల్, నర్సింగ్ కళాశాలలతో పాటు ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటు కావడంతో ఈ రహదారికి ప్రాధాన్యత ఏర్పడింది. పాతికేళ్ల క్రితం నాణ్యత లేకుండా ఎగుడు దిగుడు భూములలోనుంచి భీమిలి మున్సిపాల్టీ నిర్మించిన రహదారి అసంపూర్తిగానే ఉండేది. తరువాత పలుమార్లు మరమ్మతులు చేయించినా వాహనాల రాకపోకలకు ఏ మాత్రం వీలు లేకుండా పోయింది.

రహదారికి ఇరువైపులా గెడ్డలు కబ్జా

నమ్మివానిపేట నుంచి ఆదర్శనగర్‌కు వచ్చే వరకు రహదారికి ఇరువైపులా గెడ్డలను సమీప భూ యజమానులు కలిపేసుకున్నారు. దీంతో సహజ సిద్ధంగా ప్రవహించవలసిన గెడ్డలు దారి తప్పాయి. ప్రస్తుతం మెడికల్, ఇంజినీరింగ్ కళాశాలలు వాటి ఎదురుగా అపార్ట్‌మెంట్ వాసులు వినియోగిస్తున్న నీరు ఆదర్శనగర్ వైపు ప్రవహించలేక ఎక్కడికక్కడ మురుగు నీటి గుంతలుగా ఏర్పడ్డాయి. వాస్తవానికి సంగివలస, నమ్మివానిపేట గ్రామాల నుంచి గెడ్డల ద్వారా వచ్చే నీరు ఆదర్శనగర్ ఎర్ర చెరువు, నల్ల కోనేరు ద్వారా చిట్టివలస పెద్ద చెరువులోకి ప్రవహించాలి.



గుంతలో బోల్తా పడిన కారు (ఫైల్)

ఆక్రమణల కారణంగా అలా జరగకపోవడంతో ఇరుకైన రహదారిలో తరచూ రాకపోకలు సాగించే ద్విచక్రవాహనాలు, కార్లు, ఆటోలు గుంతలలో బోల్తాపడుతున్నాయి. ఈ రహదారిలో నడకదారిన కూడా రాకపోకలు పెరిగినందున ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ స్పందించి ఈ రహదారిని ఆధునికీకరించి అవసరమైన చోట్ల కల్వర్టులు నిర్మించి గెడ్డలు పునరుద్ధరించాలని కోరుతున్నారు. గుంతలు ఉన్నచోట ప్రమాదాలు జరుగకుండా హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలంటున్నారు.



గుంతలో బోల్తా పడిన కారు

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఆనందపురం : ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తన నివాసంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. కుసులువాడకు చెందిన బవురుబిల్లి దేముడమ్మ మోకాలు చిప్పకు శస్త్ర చికిత్స చేసుకోగా ఆరోగ్యశ్రీ పథకం వర్తించక పోవడంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు భీమిలి ఎమ్మెల్యే సిఫార్సుతో రూ.55వేలు ఆర్థిక సాయం మంజూరైంది. అలాగే రెల్లి బంగారమ్మ తన రెండు మోకాళ్ల చిప్పలకు శస్త్ర చికిత్స చేసుకోగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.1.30 లక్షలు మంజూరైంది. ఈ మేరకు వాటికి సంబంధించి వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చెక్కులను అందజేశారు.

మూగజీవాలకు ఆహారం

తగరపువలస: చిట్టివలస సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం మూగజీవులకు ఆహారం సేవా కార్యక్రమంతో పాటు అంబేద్కరు కూడలిలో మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ముందుగా మూగజీవులకు ఆహారం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర టెక్నికల్ కో ఆర్డినేటర్ దాణా, నీళ్ల కుండీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో సమితి ప్రతినిధులు సత్యసాయి, సత్యనారాయణ, దివాకర్, సంతోష్, రవిప్రసాద్, సూర్య, టివిఆర్ బాబా, భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీ, నీట్‌పై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న మేకా నరేంద్రకృష్ణ

తగరపువలస : ఇటీవల పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సంగివలస శశి విద్యాసంస్థలలో ఆదివారం ఐఐటీ, నీట్‌లపై అవగాహన సదస్సు జరిగింది. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి మూడువేల మంది ఈ సదస్సులో పాల్గొన్నారు. ముందుగా శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో ఉన్నత ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నట్టు తెలిపారు. దానికి నిదర్శనంగానే తమ విద్యార్థులు అత్యుత్త ర్యాంకులు సాధించారన్నారు. వైస్ చైర్మన్ మేకా నరేంద్రకృష్ణ మాట్లాడుతూ విశాఖలో తమ బ్రాంచ్ ప్రారంభించిన కొద్దికాలంలోనే ఐఐటీ, నీట్ ర్యాంకులు సాధించి ఉత్తరాంధ్ర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నామన్నారు. ఈ సదస్సులో కరస్పాండెంట్ మేకా క్రాంతి సుధ, , డైరెక్టర్ బూరుగుపల్లి సుధారాణి, ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

జ్యూట్ కార్మికుల బకాయిలపై సమావేశం నేడు

తగరపువలస: చిట్టివలస జ్యూట్‌మిల్లు యాజమాన్యం నుంచి రావలసిన బకాయిలు ఇప్పటి వరకు అందని కార్మికులతో సోమవారం ఉదయం 10 గంటలకు మిల్లు మెయిన్‌గేట్ వద్ద సమావేశం ఏర్పాటు చేసినట్టు మిల్లు ఐక్య కార్మికసంఘాల ప్రతినిధులు ఆదివారం కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ కార్మిక సంఘం, టీఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ సంఘాలు ఈ కరపత్రాలు పంపిణీ చేశాయి. కార్మికులందరికీ మార్చి 31 నాటికి బకాయిలు లేకుండా చెల్లిస్తామని సంస్థ యజమాని బజోరియా పీఏ లలిత్ మోహన్..భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో హామీ ఇచ్చారన్నారు. ఇదే విషయాన్ని ఈ నెల 8న ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి దరఖాస్తులు పెట్టుకున్నా బకాయిలు రాలేదని గుర్తు చేశారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి యజమాని బజోరియాకు ఫోన్ చేయగా వాచ్ అండ్ వార్డ్ స్టాఫ్ ఉద్యోగులంతా సంస్థ మనుష్యులని వారికి కార్మికసంఘాలతో సంబంధం లేదన్నారు. మిగిలిన కార్మికులందరికీ చెల్లింపులు చేసినట్టు చెప్పారు. అయితే ఇది అవాస్తం కావడంతో దీనిపై ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఐక్యకార్మిక సంఘాలతో కలిసి ఈ నెల 19న జాయింట్ లేబర్ కమిషనర్ వద్ద సమావేశం ఏర్పాటు చేశారన్నారు. అక్కడ యజమాని అబద్ధాలను బయట పెట్టేందుకుగాను సోమవారం మిల్లు వద్ద కార్మికులతో సమావేశం కానున్నామన్నారు.

ఇప్పటి వరకు బకాయిలు, పీఎఫ్‌ల కోసం దరఖాస్తులు చేసుకున్నవారు, దరఖాస్తులు చేసుకున్నా చెల్లింపులు జరగని వారు, అప్రెంటిస్ కార్మికులు, 2019, జూలై 23 తరువాత మృతి చెందిన కార్మికుల భార్యలకు యాజమాన్యం నుంచి రూ.5వేలు రావలసిన వారు, యాజమాన్యం వద్ద ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో ఉంచి కార్మికులు ఈ సమావేశానికి రావాలని పిలుపునిచ్చారు.

మెగా వైద్యశిబిరానికి స్పందన

పద్మనాభం: మండలంలని రెడ్డిపల్లి కల్యాణ మండపంలో కిమ్స్ ఐకాన్, సత్యసాయి సేవా సమితి సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 159 మందికి పరీక్షలు జరిపారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు, రెడ్డిపల్లి ఉప సర్పంచ్ సిరుగుడి ఆదినారాయణ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. గుండె, బీపీ, సుగర్ సాధారణ వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించారు. గుండె వైద్య నిపుణులు దావల వాసుబాబు ఈ పరీక్షలు నిర్వహించారు. ఇద్దరికి స్టంట్లు వేయాలని గుర్తించారు. వీరికి కిమ్స్ ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయనున్నట్టు వైద్య శిబిరం నిర్వాహకులు తెలిపారు. ఒకరికి ఏంజియాగ్రామ్ చేయాలని నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంఘం వ్యవస్థాపకుడు రెడ్డిపల్లి జగదీష్‌బాబు, రెడ్డిపల్లి సత్య సాయి భజన మండలి కన్వీనర్ వైదా గురునాథరావు, వైఎస్సార్ సీపీ నాయకుడు ఈర్ల ఈశ్వరావు, శేరిఖండం సర్పంచ్ పల్లంటి చిన్నారావు, పాల్గొన్నారు.

అన్ని మతాల వారికి ప్రాధాన్యం



ఇఫ్తార్ విందులో పాల్గొన్న కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక

కొమ్మాది : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అన్ని మతాల వారికి ప్రాధాన్యత ఉంటుందని కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక అన్నారు. జీవీఎంసీ 6వ వార్డు కె1 కాలనీ మసీదులో వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సియాద్రి కనకరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆమె పాల్గొన్నారు. ఎంతో పవిత్రంగా జరుపుకుంటున్న రంజాన్ మాసం ఉపవాస ప్రార్థనలో పాల్గొనడం ఎంతో ఆనందం కలిగించిందన్నారు.

ఓటీఎస్ పట్టాల పంపిణీ

కొమ్మాది కే3 కాలనీలో వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక ఓటీఎస్ పట్టాలను పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి పేద వాడికి సంక్షేమ పథకాలు అందించాలనేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశయం అన్నారు. వార్డు అధ్యక్షుడు బొట్టా అప్పలరాజు, గౌరవాధ్యక్షుడు గాది రోశిరెడ్డి, ఆల్తాఫ్, అవతార్‌సింగ్, రాయన సాయి, రేణుకు తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



బైపాస్ రోడ్డు వద్ద మజ్జిగ పంపిణీ చేస్తున్న కార్మికులు

తగరపువలస : స్థానిక బైపాస్‌రోడ్డు వద్ద ఆదివారం షిర్డీ సాయి ఆటోస్టాండ్ కార్మికులు మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. నీలాతి రాము, నమ్మి చంద్రశేఖర్, జాజుల సుబ్బారావు, బమ్మిడి గోవింద సహాయ సహకారాలు అందించారు. ఈ కేంద్రాన్ని సిటు నాయకులు ఆర్.ఎస్.ఎన్.మూర్తి, కె.నాగరాణి, రవ్వ నరసింగరావు, ఎస్.అప్పలనాయుడు తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు పెంట రాజు, బి.శ్రీను, నమ్మి నాయుడు, జోగ వెంకటరావు, వుయ్ కేర్ యు సొసైటీ అధ్యక్షుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిడిగట్టులో శ్రీ మహా రుద్రయాగం



రుద్రయాగం జరిపిస్తున్న పండితులు

తగరపువలస: జీవీఎంసీ భీమిలి జోన్ నాలుగోవార్డు నిడిగట్టు గ్రామంలో ఏకాదశి సందర్భంగా ఆదివారం చింతలచెరువు నవీన్‌కుమార్ రెడ్డి శ్రీమహా రుద్రయాగాన్ని నిర్వహించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ పండితులతో ఈ యాగం నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దొాలపల్లి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాలర్‌పై బోటు



తగరపువలస: నీటిపై ప్రయాణించాల్సిన బోటు ఆదివారం జాతీయరహదారిపై ట్రాలర్‌పై దూసుకుపోయింది. సంగివలస బైపాస్‌రోడ్డు హొటల్ వద్ద ట్రాలర్ సిబ్బంది భోజనానికి వాహనాన్ని నిలిపివేసినప్పుడు ఈ మార్గం ద్వారా రాకపోకలు సాగించేవారు సెల్ఫీలు తీసుకున్నారు. కేరళలోని కొచ్చి నుంచి ఒడిశాకు ఈ బోటును రవాణా చేస్తున్నట్టు ట్రాలర్ సిబ్బంది తెలిపారు.

పండగలా మా నమ్మకం నువ్వే జగన్



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



సర్వేలో పాల్గొన్న వ్యవసాయశాఖ జిల్లా సలహా మండలి చైర్మన్ పెదబాబు



భీమిలిలో సర్వే చేస్తున్న గృహసారథులు, వైఎస్సార్‌సీపీ నేతలు

తగరపువలస: జగనన్నే మా భవిష్యత్తు..మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం పండగలా సాగింది. వైఎస్సార్‌సీపీ నాయకులు, గృహ సారథులు, కన్వీనర్లు ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పథకాలపై ఆరా తీస్తూ సంతృప్తి వ్యక్తం చేశారా లేదా లోపాలు ఏవైనా ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ఇప్పుడు అందుతున్న సంక్షేమ పథకాలపై అభిప్రాయాలు సేకరించారు. భీమిలి మండలం మజ్జివలసలో వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ దాట్ల పెదబాబు, సర్పంచ్ తుపాకుల ఆదిలక్ష్మి, కన్వీనర్లు, గృహసారథులు వెంకట కృష్ణ వర్మ, కుమారబాబు, తుపాకుల అప్పలరాజు, తుపాకుల అప్పలస్వామి, బోనిల వెంకట శివ తదితరులు పాల్గొన్నారు. జీవీఎంసీ భీమిలి జోన్ బాలాజీనగర్ సచివాలయం పరిధిలో 1,2 వార్డుల సచివాలయ కన్వీనర్ జగుపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. రెండోవార్డు చిల్లపేటలో అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, బింగి హరికిరణ్‌రెడ్డి, మునకాల ఆదినారాయణ, సరగడ శివాంజనేయరెడ్డి, డెక్కతి శ్రీనివాసరెడ్డి, దేవి, సరగడ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. ఆదర్శనగర్‌లో శిష్టకరణాల రాష్ట మహిళ అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి, చిల్ల ప్రమీల, జీరు పద్మ, సరగడ నాగిరెడ్డి, తెడ్లాపు అప్పలరాజు పాల్గొన్నారు. వలందపేటలో చిల్ల సూర్యనారాయణరెడ్డి, కొసన శ్రీనివాసరెడ్డి, శీరపు నరసింహారెడ్డి పాల్గొన్నారు. రామన్నపేటలో తమ్మిన నరసింగరావు, లెంక రమేష్, గిడుతూరి మురళి పాల్గొన్నారు. భీమిలిలో రాంభుక్త దేవి, ప్రభాకర్‌నాయుడు,బోని సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

8వ వార్డులో జగనన్నే మా భవిష్యత్తు

కొమ్మాది: జగనన్నే మా భవిష్యత్తు..మా నమ్మకం నువ్వే జగన్..కార్యక్రమం జీవీఎంసీ 8వ వార్డులో ఆదివారం జరిగింది. గుడ్లవానిపాలెంలో జేసీఎస్ వార్డు ఇన్‌చార్జ్ ఉప్పులూరి గోపి, కన్వీనర్లు గుడ్ల అజయ్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, పవన్ పాల్గొని కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. అదే విధంగా ఎండాడ రాజీవ్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో నాయకులు మాదు చంటి, నొడగల రాంబాబు, పాపారావు పాల్గొన్నారు.

రెడ్డిపల్లిలో..

పద్మనాభం: మండలంలోని రెడ్డిపల్లిలో ఆదివారం జగనన్నే మా భవిష్యత్తు..మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అంటించారు. సంక్షేమ క్యాలెండర్లు అందజేశారు. వైఎస్సార్ సీపీ, టీడీపీ పాలనలో తేడాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సిరుగుడి ఆదినారాయణ, ఈర్ల ఈశ్వరరావు పాల్గొన్నారు.

పేదలకు అండగా సంక్షేమ పథకాలు

ఆనందపురం : ఏ ఇంటికి వెళ్లినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అండగా కనిపిస్తున్నాయని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం చెప్పారు. ఆనందపురం పంచాయతీ పొడుగుపాలెంలో ఆదివారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బంక సత్యం మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అవినీతి లేని పాలన సాగిస్తుండడంతో బడుగు బలహీన వర్గాల వారు ఎంతో ఆనందంగా జీవిస్తున్నారని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి పాలనకు అన్ని గ్రామాలలోను సంపూర్ణ మద్దతు లభిస్తోందన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. గ్రామస్తులు 82960 82960 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చందక సూరిబాబు, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు చందక అప్పలస్వామి, షిణగం రామారావు, డివి నారాయణ,లండ రామారావు, చందక అప్పలనాయుడు, ఆకుల రమణ తదితరులు పాల్గొన్నారు.



రెడ్డిపల్లిలో సర్వే చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పొడుగుపాలెంలో స్టిక్కర్ అతికిస్తున్న సత్యం

హోమియో వైద్య పరీక్షలు



రోగిని పరీక్షిస్తున్న వైద్యుడు

భీమిలి: కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం భీమిలిలో 60వ ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో 102 మందికి పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్, వైద్యులు టి.జగన్నాథరావు, టీజీ మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కె.ఎస్.ఎన్.మూర్తి, కె.చంద్రశేఖర్, కేవీ భానోజీరావు, కె.శ్రీనివాసరావు, వి.లక్ష్మణరావు, వి.శ్రీనివాసరావు, వి.రాంబాబు, ఎం.శంకర్, గంధ రాము, ఎస్.సాయి తదితరులు పాల్గొన్నారు.

వెలమ సంఘం అధ్యక్షుడిగా చలుమూరి ప్రమాణ స్వీకారం



నాయుడు బాబును సత్కరిస్తున్న నాయకులు

మధురవాడ: గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మధురవాడలో చలుమూరి నాయుడు బాబు ఆదివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ నగరంలో వెలమ సంఘ సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ కుమార్, వెలమ సంఘం సెంట్రల్ ఆర్గనైజర్ చుక్కా చినబాబు, వైఎస్సార్‌సీపీ నాయకుడు చుక్కాకుల వెంకట్రావు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మెన్ నెక్కల నాయుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

తగరపువలస: ఒకటోవార్డు కొండపేటకు చెందిన మంతిన రామజోగి జయంతి సందర్భంగా అతని మనుమడు బోర విజయ కిరణ్ శ్రీ పోలమాంబ ఫుట్‌బాల్ క్లబ్ క్రీడాకారులకు ఆదివారం 30 జెర్సీలు, 20 ట్రాక్ షూట్లు అందించారు. వీటి విలువ రూ.20వేలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అక్కరమాని చినబాబు, సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారులు నమ్మి రాము, కోల చంద్రశేఖర్‌రావు, మంతిని రాంజీ, పందిరి శ్రీనివాసరావు, అనకాపల్లి శివ, శొంఠ్యాన జడ్సన్ రాబర్ట్ సన్, చేట్ల వెంకట్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



అపార్ట్‌మెంట్ వద్ద అవగాహన కలిగిస్తున్న సిబ్బంది

తగరపువలస: అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఆదివారం చిట్టివలస అగ్నిమాపక సిబ్బంది భీమిలి మండలం తాళ్లవలసలోని అపార్ట్‌మెంట్ వాసులకు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అగ్నిమాపకశాఖాధికారి జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిబ్బంది గ్యాస్ సిలిండర్, విద్యుత్ ఉపకరణాలు, అపార్ట్‌మెంట్లలో ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలో ప్రత్యక్షంగా నివారణ మార్గాలను తెలిపారు.